మార్మోగిన రామ నామం

అయోధ్యలో సోమవారం శ్రీబాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంగా సందర్భంగా చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని వివిధ ఆలయాల్లో భక్తులు సీతారాములకు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. రామనామ స్మరణతో పల్లెలు మార్మోగాయి. బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వివిధ కూడళ్లు, ఆలయాల ఆవరణల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్లపై ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. అనంతరం అన్నదానాలు, ర్యాలీలు, శోభాయాత్ర, హోమాలు నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు, ప్రముఖులు విరాళాలు అందించారు. ప్రసాదాలు పంపిణీ చేశారు. మానకొండూర్ మండలంలోని జగ్గయ్యపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మాచార్యులు వీరన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాకుండా పలువురు ఇండ్ల ముందు శ్రీరాముడి ముగ్గులు వేసి రామ భక్తిని చాటుకున్నారు. రామడుగుకు చెందిన శిల్పి వడ్లూరి గోపి పెన్సిల్‌పై బాలరాముడి రూపం చెక్కారు. వివిధ రకాల పువ్వులతో జై శ్రీరామ్ అని రాసి భక్తిభావం చాటుకున్నారు. పలు స్కూళ్ల విద్యార్థులు రామ, లక్ష్మణ, సీత, హనుమాన్ వేషధారణలో జై శ్రీరామ్ అంటూ నిదానాలు చేస్తూ ర్యాలీలో తీశారు. హుజూరాబాద్‌లో విద్యార్థుల జై శ్రీరామ్ అక్షర రూపం ఆకట్టుకుంది. ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామమందిరం నిర్మించాలని అయోధ్యలో కరసేవకులు చేసిన పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న గంగాధర మండలం గట్టుభూత్కూర్‌కు చెందిన కరసేవకులను సర్పంచ్ సన్మానించారు. గన్నేరువరం మండలం ఖాసీంపేట శ్రీమానసాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు, అనంతరం ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో కోలాటాల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. హుజూరాబాద్‌లో శ్రీరాముడి కల్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిషాలిని దంపతులు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రాముడి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. జమ్మికుంట పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో సహస్ర దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, భవాని భజన మండలి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా, శ్రీరామరక్ష స్తోత్రం పారాయణం చేశారు. – సాక్షి నెట్‌వర్క్


హుజూరాబాద్: స్వామివారి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దంపతులు


రామడుగు: వెలిచాలలో ఇంటి ముందు ముగ్గు


హుజూరాబాద్: జై శ్రీరామ్ ఆకృతిలో విద్యార్థులు


గంగాధర: కోట్ల నర్సింహులపల్లిలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు


రామడుగు: వేషధారణల్లో విద్యార్థులు


రామడుగు: వెలిచాలలో సర్పంచ్ పూజలు


తిమ్మాపూర్: పోరండ్ల ఆలయంలో భక్తుల పూజలు


గన్నేరువరంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్


చిగురుమామిడి: బొమ్మనపల్లిలో ప్రత్యేక పూజలు


గంగాధర: గట్టుభూత్కూర్‌లో కరసేవకులకు సన్మానం


రామడుగు: వెదిర శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో పువ్వులతో జైశ్రీరామ్


హుజూరాబాద్: రామాయణఘట్టంలో విద్యార్థులు


సైదాపూర్: వెన్నంపల్లిలో శ్రీరామ పారాయణం


హుజూరాబాద్: స్వామివారి కల్యాణం తిలకిస్తున్న భక్తులు


ఇల్లందకుంట: ఆలయంలో బారులు తీరిన భక్తులు


చొప్పదండి: మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ పూజలు


జమ్మికుంట: సహస్ర దీపాలంకరణలో భక్తులు


హుజూరాబాద్‌రూరల్: లైవ్ వీక్షిస్తున్న భక్తులు


చొప్పదండి: సాయిబాబా ఆలయంలో


శంకరపట్నం: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


మానకొండూర్: జగ్గయ్యపల్లి దేవాలయంలో

క్లుప్తంగా

ఎరువుల దుకాణం తనిఖీ



చొప్పదండి: పట్టణంలోని ఎరువులు, ఫర్టిలైజర్ షాపులను ఏవో వంశీకృష్ణ సోమవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్లు, కాంప్లెక్స్ ఎరువుల స్టాక్, ఈపీఓఎస్ మిషిన్లను పరిశీలించారు.

సైదాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం మండల వ్యవసాయాధికారి వైదేహి ఎరువుల దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేశారు. రికార్డులు, ఈ పోస్ మిషన్, స్టాక్ రిజిష్టర్ గ్రౌండ్ బ్యాలన్స్ చెక్ చేశారు. ఎరువుల విక్రయాలు ఈ పోస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని డీలర్లకు సూచించారు. అనంతరం పంటలను పరిశీలించి చీడ పీడలకు తగు మందులు పిచికారీ చేయాలని సూచించారు. ప్రభుత్వ సూచన మేరకు ప్రతిరోజు పంటల పరిశీలన, ఎరువుల దుకాణాల తనిఖీ చేపట్టనున్నామని తెలిపారు.

అర్కండ్ల వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

శంకరపట్నం: అర్కండ్ల వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని సర్పంచ్ అనిత సోమవారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిలబెట్టుకోవాలని, గత ఎమ్మెల్యేలు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని, చాలాసార్లు ఎమ్మెల్యే, ఎంపీ, నాయకులు, అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం జరగలేదన్నారు. లోలెవల్ వంతెనతో ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణమే హైలెవల్ వంతెన నిర్మించాలని వినతిపత్రంలో కోరారు.

నియామకం


నియామకపత్రం అందుకుంటున్న సంజీవ్

మానకొండూర్: మానకొండూర్ మండలం ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా గోశెట్టి సంజీవ్ నియామకమయ్యారు. సోమవారం మండల కేంద్రంలో ఫోరం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా చైర్మన్ సీమ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. అనంతరం మండల అధ్యడిగా సంజీవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో నెల్లి శంకర్, సంపత్, శ్రీనివాస్, శంకర్, రమేశ్, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక: ప్రజలు అధైర్యపడొద్దు అండగా ఉంటానని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో హామీ నెరవేరుస్తానని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ నుంచి నర్సింగాపూర్ గ్రామం వరకు చేపడుతున్న ఫోర్‌లేన్ రోడ్డు పనులను సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. సమ్మక్క, సారలమ్మ జాతర సమీపిస్తున్నందున పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సమ్మక్క జాతర కోసం ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తానని అన్నారు. అనంతరం అయోధ్యలో రాముడి విగ్రహప్రాణప్రతిష్ఠ కార్యక్రమం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిర్మల్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై వంశీకృష్ణ, ఆర్‌అండ్‌బీ, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి

బావులను పూడ్చివేయొద్దు

గన్నేరువరం: మిడ్‌మానేరు ప్రాజెక్టు కుడికాల్వకు అనుసంధానంగా నిర్మించిన ఉపకాల్వల పక్కన ఉన్న వ్యవసాయ బావుల పూడ్చివేతను వెంటనే నిలిపివేయాలని గునుకులకొండాపూర్ రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో రైతులు వాగ్వావాదానికి దిగారు. ఉపకాల్వకు 14కు 30 మీటర్ల దూరంలో ఉన్న తన వ్యవసాయ బావిని నీటిపారుదలశాఖ అధికారులు సోమవారం పూడ్చివేయడానికి ప్రయత్నించారని రైతు, బీజేపీ నాయకుడు సొల్లు అజయ్‌వర్మ తెలిపారు. పోలీసుల జోక్యంతో బావి పూడ్చివేతను నిలిపివేశారని తెలిపారు. కొంతమంది రైతులకు చెందిన వ్యవసాయ బావులను రాత్రి సమయాల్లో పూడ్చివేస్తున్నారని ఇలా చేయడం ఏంటని అధికారులు ప్రశ్నించారు. గ్రామంలో కొందరు రైతులకు భూపరిహారం ఇవ్వకుండా కాల్వ నిర్మాణం చేపట్టారని, వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తన బావి అర్ధాంతరంగా పూడ్చివేశారని దీంతో పంట పొలాలకు సాగు నీరు అందించలేని పరిస్థితి నెలకొందని రైతు రాజేందర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.


టిప్పర్‌ను అడ్డుకున్న రైతులు

కొవ్వొత్తులతో నాయకుల నిరసన


హుజూరాబాద్‌లో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూరాబాద్: అస్సాంలోని దేవాలయానికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వెళ్లకుండా అడ్డుకున్న బీజేపీ నాయకుల తీరును నిరసిస్తూ పట్టణంలో సోమవారం రాత్రి కాంగ్రెస్ నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు వస్తున్న ఆదరణ ఓర్వలేక బీజేపీ నాయకులు అడ్డుకుంటున్నారని, మూల్యం తప్పదని అన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు కిరణ్, ఇల్లందకుంట, మండలాల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యాలయం ప్రారంభం

సైదాపూర్: మండలంలోని ఆకునూర్‌లో ఇటీవల నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి సోమవారం ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో రూ.20 లక్షలు, ఎంపీ నిధుల నుంచి రూ. 5 లక్షలు మొత్తం రూ.25 లక్షలతో భవనాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించామని రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమ్య, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

శంకరపట్నం: సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టిన బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రిపై బీజేపీ అనుబంధం సంఘం నాయకుడు అనుచిత వ్యాఖ్యలు చేశాడు, సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదుచేసిన వారిలో తిరుపతి, ఇసాముద్దీన్, షారుఖ్, ప్రశాంత్, శ్రావణ్ ఉన్నారు.

చిగురుమామిడి: అనుచిత పోస్టులు పెట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ గీకురు రవీందర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంత్రిపై పోస్టులు పెట్టివారిపై చర్యలు తీసికోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో డీసీసీ అధికార ప్రతినిధి దాసరి ప్రవీన్‌కుమార్, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు లక్ష్మణ్, వేణు, నాయకులు ప్రశాంత్, మల్లారెడ్డి ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను మండలంలోని రామక్రిష్టాపూర్ సమీపంలో పట్టుకున్నామని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. కోర్కల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మానేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. కొండపాక గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌ను సీజ్ చేసి తహసీల్దార్‌కు అప్పగించామని, అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కేసు నమోదు

జమ్మికుంట: దాడికి పాల్పడిన ఓ వ్యక్తిపై సోమవారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ బొర్పటి రమేశ్ తెలిపారు. పట్టణానికి చెందిన సిద్దురి సంపత్‌రావుపై పబ్బు శ్రీనివాస్ భూ సంబంధిత విషయంపై దాడికి పాల్పడ్డాడు. సంపత్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

అభివృద్ధి పనులు ప్రారంభం


అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి: మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మండలంలోని మంగళపల్లిలో రూ.9.20 లక్షలతో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండలంలోని సాంబయ్యపల్లిలో రూ. 20 ఈజీఎస్ నిధులతో నిర్మించిన జీపీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్లకు అన్నిఅధికారాలు ఇవ్వాలి

రామడుగు: ధరణి సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్లకు అన్ని అధికారాలు ఇవ్వాలని ఆదిశగా చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండారి మల్లేశం సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే వార్డు సభ్యులకు గౌరవ వేతనం రూ. పదిహేనువందలు అందజేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులు మెరుగైన స్కిల్స్ పెంపొందించుకుంటే అపార అవకశాలు ఉంటాయని ప్రముఖ ఎంఎస్‌సీ కంపెనీ సీనియర్ డెవలపర్ గాజుల సాయికుమార్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ సూచించారు. మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎలక్ట్రికల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రారంభోత్సవ సభకు హాజరై మాట్లాడారు. విద్యార్థులు జాబ్ స్కిల్స్‌కు సంబంధించిన అంశాల్లో పాల్గొనడం ద్వారా మెలకువలు తెలుస్తాయని, ఆక్టివిటీస్‌లో పాల్గొంటే నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ప్రతి విద్యార్థి ప్రాక్టికల్, కమ్యూనికేషన్, లీడర్‌షిప్ స్కిల్స్ నేర్చుకోవటంపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ప్రతిభా పోటీల్లో ప్రతిభ కనబర్చి విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఈశ్వరయ్య, రిజిస్ట్రార్ వెంకటయ్య, అధ్యాపక సమన్వయకర్త రాకేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు అందిస్తున్న సాయికుమార్, శంకర్

బాలల సంరక్షణ కమిటీ సమావేశం


ప్రతిజ్ఞ చేస్తున్న కమిటీ సభ్యులు

రామడుగు: రామడుగు మండల బాలల సంరక్షణ కమిటీ సమావేశం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ కలిగేటి కవిత, కమిటీ చైర్మన్ అధ్యక్షత నిర్వహించారు. సమావేశంలో బాల్యవివాహాలు, బాలల హక్కులు, సంరక్షణ, బాలకార్మిక వ్యవస్థ వంటి అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు. వీటిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని తహసీల్దార్ భాస్కర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్‌రావు, సీడీపీవో కస్తూరి, ఎంఈవో వేణుకుమార్, వైద్యాధికారి రమేశ్, సర్పంచ్ పంజాల ప్రమీల, ఏపీఎం ప్రభాకర్ పాల్గొన్నారు.